పత్రికాప్రకటన                                                    కాకినాడ, డిసెంబర్ 28, 2018 .

క్రీడలు శారీరక ధృఢత్వం మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని, రెవెన్యూ ఉద్యోగులు ఎంతో ఒత్తితో పని చేస్తారని, వీరికి ఈ ఆటల పోటీల వలన ప్రశాంతత చేకూరుతుందని రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు.

శుక్రవారంనాడు జిల్లా క్రీడా ప్రాగణంలో ఏర్పాటు చేసిన 8వ రెవెన్యూ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు ముగింపు వేడుకలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జిల్లా రెవెన్యూ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఈ క్రీడల పోటీల్లో వలన రెవెన్యూ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారని ఆటల పోటీలలో గెలుపు, ఓటములు తప్పవని ఓడిపోతే కృంగిపోకుండా, గెలిచామని పొంగి పోవద్దని, ఓటమే గెలుపుకు నాంది అన్నారు. ఈ క్రీడలలో రాణించినట్లే వృత్తిలో కూడా కష్టపడి పని చేసి రాణించి, రెవెన్యూ శాఖకు మంచి పేరు తేవాలన్నారు. మనిషికి గుండె ఎంత ముఖ్యమో ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ అంత ముఖ్యమని, ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా రెవెన్యూ శాఖ పని చేస్తుందన్నారు. రెవెన్యూ శాఖలో సంఘం ఏర్పాటు చేసుకుని, వారికి వచ్చిన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడానికి ఈ ఆటల పోటీల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా అధ్యక్షత వహించి మాట్లాడుతూ క్రీడల ద్వారా రెవెన్యూ ఉద్యోగులలోని పని ఒత్తిడిని తొలగించి, వారిలో క్రీడా స్ఫూర్తి పెంచడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉద్యోగులకు ఆరోగ్యమే మహా భాగ్యమని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్సి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వానికి సమాజానికి చాలా ముఖ్యమైన శాఖ రెవెన్యూ శాఖ అని, నిర్దిష్టమైన పని వేళలు లేకుండా నిరంతరం పని చేస్తారని, ప్రకృతి వైపరీత్యాలు, తదితర సమయాలలో ప్రజలకు మంచి సేవలు అందించి, ప్రజల గుండెల్లో నిలుస్తారన్నారు. జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి సమన్వయతో రెవెన్యూ ఉద్యోగులు పని చేస్తారన్నారు. జిల్లాకు ఆపద, విపత్కర పరిస్థితులు, సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం మొదటిగా గుర్తు చేసుకొనేది రెవెన్యూ శాఖేనన్నారు. మూడు రోజుల పాటు ఈ పోటీల ద్వారా ఒత్తిడి తగ్గించుకోవడానికి, స్ఫూర్తి నింపడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ఈ పోటీలలో గెలుపొందిన వారికి అతిధులు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ రూరల్, పిఠాపురం శాసన సభ్యులు పిల్లి అనంత లక్ష్మి సత్యన్నారాయణ మూర్తి, ఎస్వీఎస్ఎన్ వర్మ, జడ్పి ఛైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, ఎపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు పితాని త్రినాధ్ రావు, ఎపిఆర్ఎస్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.దివాకర్, జేసి-2 సిహెచ్ సత్తిబాబు, డిఆర్ఓ ఎస్ఎస్ఎస్ సుబ్బలక్ష్మి, ఐటిడిఏ, రంపచోడవరం పిఓ నిషాంత్ కుమార్, రాజమహేంద్రవరం సబ్ కలక్టర్ సాయికాంత్ వర్మ, రంపచోడవరం సబ్స కలక్టర్వి.వినోద్ కుమార్, ఎటపాక సబ్ కలక్టర్ అభిషిక్త్ కిషోర్, అసిస్టెంట్ కలక్టర్ ధ్యాన చంద్ర, ఆర్డిఓలు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )